[2010] 1 S.C.R. 815

కర్నాటక రాష్ట్రము మరియు ఇతరులు

వర్సెస్

గడిలింగప్ప మరియు ఇతరులు

(సివిల్ అప్పీలు నెం.లు 819-851/2010)

జనవరి 22, 2010

[V.S. సిర్పూర్కర్ మరియు డా. ముకుందకం శర్మ, న్యాయమూర్తులు]

*సేవా చట్టము: క్రమబద్ధీకరణ – ఉపాధ్యాయ ఉద్యోగము కొరకు నిర్దిష్టించబడిన కనిష్టమైన అర్హత పూర్తి చేయబడలేదు – క్రమబద్ధీకరణ కొరకు దరఖాస్తు – కొనసాగించబడరానిది.*

*పూర్వ దృష్టాంతము: ఇంతకు ముందరి కేసులో చేయబడిన తప్పు – తీర్పు: అదే అనుమతించరాదు లేదా శాశ్వతత్వము చేయరాదు.*

ప్రతివాదులు గౌరవ వేతనముపై ప్రభుత్వముచే నడుపబడుతున్న ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా నియమింపబడినారు. అయితే, ఉపాధ్యాయుని ఉద్యోగమునకు కావలసిన నిర్దిష్ట కనిష్ట అర్హత ఐన TCH వారు కలిగి ఉండలేదు. ప్రతివాదులు, తాము దీర్ఘ కాలము నుండి ఎలాంటి భంగము లేకుండా గౌరవ ఉపాధ్యాయులుగా నిరంతర సేవలు చేసినందువలన, వారు తమ సేవలను క్రమబద్ధీకరించమని కోరినారు. వారు నిర్దిష్టిమైన కనిష్ట అర్హత ఐన TCH పొందియుండనందు వలన వారి యొక్క ప్రార్ధన నిరాకరించబడింది. ఉన్నత న్యాయస్థానము ప్రతివాదులు దాఖలు చేసిన రిట్ దరఖాస్తులను ఆమోదించింది. అందువలన, ఈ అప్పిళ్ళు.

అప్పిళ్లను అనుమతిస్తూ, ఈ న్యాయస్థానము:

తీర్మానం: 1. వాస్తవంగా, ప్రతివాదులు దీర్ఘకాలంగా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులుగా పనిచేయుచున్నారు మరియు ఆ విధంగా, వారు అట్టి సేవలను ఎలాంటి ఆటంకము లేకుండా, నిరంతరంగా కొనసాగించారు. అయితే, ప్రతివాదులు ఎవరు కూడా ఉపాధ్యాయ పదవికి నియామకము పొందినప్పుడు, TCH చదువును, ఏదైతే నిర్దిష్ట కనిష్ట అర్హత అయి ఉన్నదో దానిని అభ్యసించలేదు. ప్రతివాదులు నిర్దిష్ట కనిష్ట అర్హత కలిగి లేనందు వలన

మరియు వారి యొక్క నియామకములు అట్టి శ్రేణి నియామక నిబంధనలకు విరుద్ధంగా వుండుట చేత, వారి నియామకములు చట్ట విరుద్ధమైనవి. [పేరా 7][818-C-E]

*కార్యదర్శి, కర్నాటక రాష్ట్రం మరియు ఇతరులు వర్సెస్ ఉమాదేవి (3) మరియు ఇతరులు (2006) 4 SCC 1; అఫీషియల్ లిక్విడేటర్ వర్సెస్ దయానంద్ మరియు ఇతరులు (2008) 10 SCC 1* లపై ఆధారపడ్డారు.

2. స్థిర పడిన సూత్రము ఏమంటే – ఒకవేళ పూర్వ కేసులందు ఒక తప్పిదము జరిగినప్పటికీ, అట్టి దాన్ని శాశ్వత పరుచకూడదు. [పేరా 7][819-A]

కేసు లా రిఫరెన్స్:

| | | |
|---|---|---|
| (2006) 4 SCC 1 | ఆధారపడినది | పేరా-7 |
| (2008) 10 SCC 1 | ఆధారపడినది | పేరా-8 |

సివిల్ అప్పీలేట్ అధికార పరిధి: సివిల్ అప్పీలు నెం.819-851/2010.

బెంగళూరులోని కర్నాటక ఉన్నత న్యాయస్థానము, తేదీ: 26.7.2004 నాడు రిట్ దరఖాస్తు నెం.45859-45891/2003 నందు వెలువరించిన తీర్పు మరియు ఉత్తర్వుల నుండి.

సంజయ్ ఆర్. హెగ్డే, ఎ. రోహన్ సింగ్, అమిత్ Kr. చావ్లా, అప్పీలుదార్ల తరపున.

రాజేశ్ మహళే, ప్రతివాదుల తరపున.

న్యాయస్థానము యొక్క తీర్పు న్యాయమూర్తి డా.ముకుందకం శర్మ చేత వెలువరించబడింది.

1. అనుమతి మంజూరు చేయబడింది.

2. కర్నాటక ఉన్నత న్యాయస్థానము, బెంగుళూరు నందు ప్రతివాదులచే దాఖలు చేయబడిన రిట్ దరఖాస్తులను, ఆ న్యాయస్థానం యొక్క ద్విసభ్య ధర్మాసనము 26.7.2004 నాటి ఉత్తర్వుల చేత ఆమోదించింది. ఈ ఉత్తర్వులను అప్పీలుదారులు, ఈ అప్పీలు నందు సవాలు చేసినారు. ఆ

ఉత్తర్వుల చేత, ఉన్నత న్యాయస్థానము KAT యొక్క నిర్ణయాన్ని కొట్టివేసి, ప్రతివాదుల యొక్క తమ యొక్క సేవలను క్రమబద్ధీకరించాలన్న ప్రార్థనను ఆమోదించింది.

3. సంబంధిత వాస్తవాలు సంక్షిప్తంగా ఇచ్చట చెప్పబడుతున్నాయి. ఇచ్చటి ప్రతివాదులు ప్రభుత్వము చేత నడుపబడుచున్న ప్రాథమిక పాఠశాలల యందు ఉపాధ్యాయులుగా గౌరవ వేతనము పైన నియమింపబడినారు. అయితే, ప్రతివాదులు ఉపాధ్యాయ వృత్తికి నిర్దిష్టమైన TCH అర్హతను కలిగి వుండలేదు. ప్రతివాదులు, తాము ఎలాంటి విరామం లేకుండా దీర్ఘకాలంగా గౌరవ ఉపాధ్యాయులుగా, నిరంతరమైన సేవలను అందించుచున్న రీత్యా తమను క్రమబద్ధీకరించాలని కోరినారు. ఉపాధ్యాయ ఉద్యోగమునకు కావలసిన కనీస నిర్దిష్టమైన అర్హత కలవారిని మాత్రమే క్రమబద్ధీకరణమునకు పరిశీలించబడుతుందని మరియు ప్రతివాదులకు నిర్దిష్టమైన కనీస అర్హత ఐన TCH లేనందు వలన వారిని క్రమబద్ధీకరణము, విలీనము చేయలేమని, మరియు వారు ఒకవేళ నిర్దిష్టమైన కనీస అర్హత లేనప్పటికీ వారిని క్రమబద్ధీకరణ గాని విలీనము గాని చేసినట్లైతే, అది విరుద్ధమైన వివక్ష అవుతుందని మరియు అది రాజ్యాంగము యొక్క ఆర్టికల్ 14 మరియు 16 యొక్క ఉల్లంఘన అవుతుందని, ఒకటవ అప్పీలుదారు వారి యొక్క వినతిని తిరస్కరించినారు.

4. ప్రతివాదులు దాని వలన బాధపడి KAT ను సంప్రదించినారు. అయితే KAT చేత వారి దరఖాస్తులు తిరస్కరింపబడినవి. KAT యొక్క తీర్పుకు వ్యతిరేకముగా, ఇచ్చటి ప్రతివాదులు, కర్నాటక ఉన్నత న్యాయస్థానం యొక్క ద్విసభ్య ధర్మాసనము ముందు రిట్ దరఖాసు నెం.45859-891/2003 (S-KAT) దాఖలు చేసినారు. ఆ ద్విసభ్య ధర్మాసనము అట్టి రిట్ దరఖాస్తులను, ఆ న్యాయస్థానం రిట్ పిటిషన్ 33173-33220/2003 (S-KAT) నందు వెలువరించిన తీర్పులను అనుసరిస్తూ, ఇచ్చట ప్రతివాదులు దాఖలు చేసిన రిట్ దరఖాస్తులను అనుమతించింది.

5. మేము కక్షిదారుల యొక్క న్యాయవాదుల వాదనలను అలకించినాము మరియు మా ముందర ఉంచబడిన ముద్రిత సమాచారాన్ని జాగ్రతగా పరిశీలించినాము. అప్పీలుదారుల తరపున నివేదించిన వాదనల యొక్క కీలకమైన అంశము ఏమంటే, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఉండవలసిన TCH అర్హతను తృప్తి పరచలేదని, అయినప్పటికీ ప్రతివాదుల యొక్క సేవలను క్రమబద్ధీకరించమని కోరిన విషయాన్ని అనుతించి ఉన్నత న్యాయస్థానము తప్పిదము చేసిందనేది.

6. మరొక ప్రక్క, ప్రతివాదుల యొక్క న్యాయవాది ఉన్నత న్యాయస్థానము యొక్క తీర్పును సమర్థించుతూ, అట్టి తీర్పును సమర్థించుటకు మమ్ములను ఒప్పించే ప్రయత్నము చేస్తూ, ప్రస్తుత అప్పీలును కొట్టివేయమని కోరినాడు.

7. ప్రతివాదులు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులుగా దీర్ఘకాలముగా పనిచేయుచున్నారని, వారి అట్టి సేవలు నిరంతరంగా, ఎలాంటి విరామము లేకుండా కొనసాగిస్తున్నారన్న మాట అంగీకరించబడిందే. అయితే, సంబంధిత దస్త్రములను పరిశీలించిన అనంతరము, వెలుగు చూసిన అంశము ఏమంటే ప్రతివాదులలో ఏ ఒక్కరు కూడా TCH పాఠ్యాంశము ఏదైతే ఉపాధ్యాయుడుగా నియమించుటకు అవసరమయిన నిర్దిష్ట కనిష్ట అర్హతగా, వారు నియమించిన సమయము నందు నిర్దేశించపరచబడిందో దాని యందు కృతార్థులు కాలేదని. ప్రతివాదులు నిర్దిష్టమైన కనిష్ట కలిగి లేరని, అందువలన వారి నియామకము దాని యొక్క శ్రేణి మరియు నియామక నిబంధనలకు విరుద్ధంగా ఉన్నందు వలన, వాటిని పరిశీలనాత్మకంగా పరిశీలించిన అనంతరము, వారి నియామకములు చట్ట వ్యతిరేకమైన నియామకములని మా యొక్క అభిప్రాయము. ప్రత్యేకముగా తాము షెడ్యూల్డ్ కులములకు గాని షెడ్యూల్డ్ తెగలకు గాని చెందుతామన్న విషయము, మా ముందు కానీ, లేదా, రిట్ దరఖాస్తు నెం. 45859-891/2003 నందు ఉన్నత న్యాయస్థానము, ఏదైతే పిటిషనర్లను క్రమబద్దీకరించుటకు ముఖ్యముగా పరిగణలోనికి కానీ, దాని దృష్టిలోనికి కానీ తేలేదు, ఇది రిట్ దరఖాస్తు నెం. లు 33173-33120/2003 (S-KAT), దాని యందు కాని ఉన్నత న్యాయస్థానము దృష్టికి తేలేదు. అది కాకుండా రాజ్యాంగ ధర్మాసనము కార్యదర్శి, కర్నాటక రాష్ట్రము మరియు ఇతరులు వర్సెస్ ఉమాదేవి (3) మరియు ఇతరులు (2006) 4 SCC 1 నందు ఏ తీర్మానాలు అయితే స్థాపించబడిన సూత్రాలకు విరుద్ధంగా వుంటాయో మరియు ఉమా దేవి (పైన) కేసు నందు జారీ చేయబడిన ఆదేశములు వారి యొక్క పూర్వ ఉదాహరణలను వక్రీకరిస్తాయి. పూర్వ వివాదములందు, ఏదేని తప్పు చేయబడినప్పటికి, దానిని శాశ్వతము చేయరాదనేది, చట్టము యొక్క స్థిరపరుచబడిన సూత్రము, అన్న విషయాన్ని మేము ఎత్తి చూపాలనుకుంటున్నా .

8. అందువలన, పైన వివరించిన పరిస్థితుల మరియ ఈ న్యాయస్థానము ఉమాదేవి (పైన ఉదహరించింది) కేసు నందు మరియు అఫీషియల్ లిక్విడేటర్ వర్సెస్ దయానంద్ మరియు ఇతరులు (2008) 10 SCC 1, నందు వెలువరించిన తీర్పుల దృష్ట్యా, ప్రతివాదుల యొక్క క్రమబద్దీకరణకై చేసిన విన్నపము ఆమోదించలేకున్నాము. కాబట్టి, మేము ప్రస్తుత అప్పీళ్ళు

ఆమోదించుటకు అనువైనవని పరిశీలనాత్మకముగా అభిప్రాయపడుతూ, మేము అలానే చేస్తున్నాము. అయితే, ప్రతివాదులకు చట్ట ప్రకారము ఇంకా ఏదైనా పరిహారము అనుకూలంగా వున్నట్లైతే దానిని ఉపయోగించుకొనుటకు వారికి స్వేచ్ఛను ఇస్తున్నాము.

అప్పీళ్ళు అనుమతించబడినవి.

అనువాదము చేయబడిన ఆంగ్ల పుటలు: 5

సంబంధిత తెలుగు పుటలు: 5

అనువాదకుడు: BVS